జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 23 | ఏప్రిల్, 2025 | పేజీలు 7

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




4 లో

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

30లోపు దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి

భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు

ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్.పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం

- మిగతా 4లో

# భూ భారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు



**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** రఘునాధపాలెం రైతు వేదికలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం గ్రామ రైతువేదికలో రఘునాధపాలెం మండలానికి సంబంధించి భూ భారతి

- మిగతా 4లో

# రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేయండి..

ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ కు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ఆదేశం

రైల్వే స్టేషన్‌లో ఎస్కులేటర్, ఇతర నిర్మాణాల పరిశీలన

స్టేషన్ ఎదుట స్టాల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి టీ తాగిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం

2 లో



# ఇంటర్ ఫలితాలలో గిరిజన గురుకుల విద్యార్థుల విజయ కేతనం


డి గుణశేఖర్
యం పి సి ప్రథమ సంవత్సరం
460/470


బానోత్ చరణ్
బైపీసీ ప్రథమ సంవత్సరం
428/440


కె.యశ్వంత్
బైపీసీ ప్రథమ సంవత్సరం
427/440

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రఘునాధపాలెం మండలం స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా కళా శాల ఖమ్మం విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగర వేశారు. కళాశాల నుండి ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం లో మూడ్ రామ్ చరణ్ 975, రమావత్ భాను కుమార్ 974, బానోత్ విజయ్ 968 తో పాటు 13 మంది విద్యార్థులు 900 కు పైగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభా గంలో భూక్యా భానుప్రకాష్ 949, ధరావత్ దామో దర్ 946, నెనావత్ కిరణ్ 935, ముడావత్ వర్షమ్ నాయక్ 931తో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బానోత్ జశ్వంత్ 462, మాలోత్ అభిలాష్ 461, దరావత్ గుణశేఖర్ 460 తో పాటు ఏడుగురు విద్యార్థులు 450 కి పైగా మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో బానోత్ చరణ్ 428, జాదవ్ తరుణ్ 427, కట్రావత్ యశ్వంత్ 427 మార్కులతో పాటు ఆరుగురు విద్యార్థులు 400 మార్కులుకు పైగా సాధించారు. కళాశాల ద్వితీయ సంవత్సరంలో 82% , ప్రథమ సంవత్సరంలో 98% ఫలితాలతో మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్, మరియు అధ్యాపకులుతో కలసి అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.


మూడ్ రామ్ చరణ్
ఎంపీసీ ద్వితీయ సంవత్సరం
975/1000


రమావత్ భాను కుమార్
ఎంపీసీ ద్వితీయ సంవత్సరం
974/1000


బానోత్ విజయ్ కుమార్
ఎంపీసీ ద్వితీయ సంవత్సరం
968/1000


భూక్యా భాను ప్రకాష్
బైపీసీ ద్వితీయ సంవత్సరం
949/1000


దరావత్ దామోదర్
బైపీసీ ద్వితీయ సంవత్సరం
946/1000


నెనావత్ కిరణ్
బైపీసీ ద్వితీయ సంవత్సరం
935/1000


బి జశ్వంత్
యం పి సి ప్రథమ సంవత్సరం
462/470


యం అభిలాష్
యం పి సి ప్రథమ సంవత్సరం
461/470

# రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేయండి..

### ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

### సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ కు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ఆదేశం

### రైల్వే స్టేషన్‌లో ఎస్కలేటర్, ఇతర నిర్మాణాల పరిశీలన

### స్టేషన్ ఎదుట స్టాల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి టీ తాగిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం పరిశీలించారు. స్టేషన్ లోపల కొత్తగా చేపట్టిన ఎస్కలేటర్ల నిర్మాణ పనుల పురోగతిని.. ఎస్ఎస్ఈ అఖిల్, సీసీఐ ఎండీ.జావిద్, ఇతర రైల్వే అధికారులు మోహన్ కుమార్, అనిల్ కుమార్ తదితరులను అడిగి తెలుసుకున్నారు.

**ఎండాకాలం కదా.. జాప్యం చేయకండి..**

గతంలో తాను తనిఖీ చేశానని, మార్చి కల్లా పూర్తి చేస్తామని అప్పుడు మాటిచ్చారని.. ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దూర ప్రాంతాలకు వెళ్లే.. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని, అసౌకర్యం కలగనివ్వొద్దని అన్నారు. ఎస్కలేటర్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించారు. ఎండాకాలం కావడంతో.. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయని, స్టేషన్ లోపల నిర్మాణాలతో ప్రయాణికులు వేచి ఉండేందుకు అసౌకర్యం చెందుతుంటారని, జాప్యం లేకుండా.. వేగంగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.

**మస్త్.. చాయ్..**

రైల్వే స్టేషన్ ఎదుట ఓ టీ స్టాల్ వద్దకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి చాయ్ తాగారు. చాయ్ అచ్ఛీ హై.. మస్త్.. (టీ.. చాలా బాగుంది..) అంటూ కితాబునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, ఐఎన్టీయూసీ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర భూ సర్వే చేపట్టాలి

### కౌలు రైతుల రక్షణ చట్టం అమలు చేయాలి

### సిపిఐ (ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** నూతన రెవెన్యూ చట్టం 2025 భూ భారతి లో భాగంగా సమగ్ర భూ సర్వే చేపట్టాలని సిపిఐ (ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక రఘునాథపాలెం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన నూతన ఆర్వో ఆర్ చట్టం భూ భారతి పై జరిగిన రైతు అవగాహన సదస్సు లో నవీన్ రెడ్డి మాట్లాడుతూ భూములు సమస్యలు పూర్తి స్థాయిలో శాశ్వత పరిష్కార కావాలంటే సమగ్ర భూ సర్వే మాత్రమే మార్గం అన్నారు. ప్రస్తుతం సాగు ఆధారంగా సర్వే చేసి భూ భారతి లో భాగంగా భూ ఆధార్ కార్డు ఇవ్వాలి. భూ భారతి నూతన ఆర్వో ఆర్ చట్టం సెక్షన్ 3 జాగీరు రద్దు 1948 ,ఇనాం రద్దు 1955 ప్రకారం ఆ భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించాలనే అలోచన విరమించుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు పేదలు సాగు చేస్తున్నారు వారిని గుర్తించి అర్హులకు పట్టాలు ఇవ్వాలి అని అన్నారు. మండలంలోని చింతగుర్తి రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 266 లో గత మూడు నాలుగు దశాబ్దాలుగా పేద ముస్లిం గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నప్పటికీ ఆ సర్వే నెంబర్ హెూల్డ్ లో పెట్టారని దానివల్ల రైతులు ఆ భూమిపైన ఎటువంటి హక్కులు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భూ భారతీ చట్టం లో కౌలు రైతుల సమస్యలు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకులు ఇమామ్, చింత గుర్తి, జింకల తండా, పరికలబోడు, గడ్డికుంట తండా రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన అర్వపల్లి యువ నాగశ్రీ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అర్వపల్లి నగేష్, శ్రీలక్ష్మి ల కుమార్తె యువ నాగశ్రీ అత్యున్నతమైన ప్రతిభ కనపరిచారు. నాగశ్రీ ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు 953 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. స్థానిక ఎస్ ఆర్ కాలేజ్, రోటరీ నగర్ లో విద్యను అభ్యసించిన నాగశ్రీ ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 470 కి 463 మార్కులు సాధించి, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో మొత్తం 953 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచిన అరవపల్లి యువ నాగశ్రీని పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# ముగిసిన పోషణ వారోత్సవాలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:** అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన పోషణ పక్షం వారోత్సవాలు మంగళవారం తో ముగిశాయి. మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం లో జరిగిన తిరుమలాయపాలెం ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా, అక్షరాభ్యాసం కార్యక్రమం ను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారాల ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.నాగమణి, అంగన్వాడీ టీచర్ బీ.అన్నపూర్ణ, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆయా లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం స్థానిక విడుదలైన 2024-2025 విద్యా సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలయందు ఖమ్మం రాపర్తి నగర్ నందు గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్ వన్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలను సాధించారు .ఎంపీసీ%ఉ% బైపీసీ గ్రూపులనందు1000 మార్కులకు గాను సాలె శరణ్య 990,హసీనా 988, ఎమ్.కల్పన 985 మార్కులతో ,ప్రథమ సంవత్సరం ఎంపీసీ నందు 470 కు గాను సన్నీ 465, ఫర్జీన్ ఫిర్దోజ్, దీప్తి శ్రీ 461 మార్కులు మరియు బైపీసీ లో 440 కు గాను కుసుమ 427, గ్రీష్మ, షోను లు 425 మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటుగా రెండవ సంవత్సరంలో 31 మంది విద్యార్థినులు 900 పైగా మార్కులతో మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థినులు 400 పైగా మార్కులతో విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలలో చదువుతున్న తమ విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల, అధ్యాపక బృందం మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

# ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి మీది కాదు

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం స్థానిక ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ పత్రిక సమావేశ ముఖ్య ఉద్దేశం నిన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం విచ్చేసి ఖమ్మం అభివృద్ధి పై ఖమ్మం మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే విరమించుకోవాలని లేని పక్షాన మీపై మహిళా కాంగ్రెస్ దీటుగా స్పందిస్తుందని తెలియజేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీని మీ పదేళ్ల అధికారంలో ఉండి ఏ ఒక్క పని ఏ ఒక్క హామీని నెరవేర్చని మీరు ఈ రోజూ తైతక్క మాటలు మాట్లాడుతూ కాలం ఎల్లపుచ్చుకుంటున్నారు మీ పార్టీ మీ ఎమ్మెల్యేలు మీ మాజీ మంత్రులు మీ మాజీ ఎమ్మెల్యేలు ఏ ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు మీరు ఈ పదేళ్లు రాజగోపాల్ అనుభవించే ఈనాడు రాష్ట్రాన్ని అభాసు పాలు చేసి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని దేవాలయం మల్ల ఖమ్మం వచ్చి కలబొల్లి మాటలు చెప్పి ప్రజలను మాయపొచ్చాలనుకుంటే చూస్తూ ఊరుకోమని మీకు ఆర్రెడీ బుద్ధి చెప్పామని ఇలాంటి వ్యవహారాలు మానుకుంటే మంచిదని సభ ముఖంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షురాలు సుగుణ 24వ డివిజన్ అధ్యక్షురాలు భార్గవి 39వ డివిజన్ అధ్యక్షురాలు చంద్రిక మహిళా కాంగ్రెస్ నాయకులు రాయల కృష్ణవేణి, సంటి భవాని, బలుసు లక్ష్మి నసీమా, గోవిందమ్మ తదిత పాల్గొన్నారు.

# గ్రామ సభలో లేని వారికి తహశీల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

### 10 రకాల ఫార్మాట్ లో రైతులు దరఖాస్తులు అందించాలి

### దరఖాస్తుల విచారణ కు మండలానికి నాలుగు టీమ్లు ఏర్పాటు

### పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్. రమేష్



**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :** షెడ్యూల్ ప్రకారం గ్రామ సభ జరిగే రోజున లేని రైతుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకునేందుకు హెల్ప్ డెస్క్ ను తహశీల్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ సూచించారు. మండలం లోని బైరవునిపల్లి లో మంగళవారం జరిగిన రెవిన్యూ గ్రామ సభ ను సందర్శించారు. రీజిష్టర్ నమోదు ను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ద్వారా రెవిన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వలేని రైతుల కోసం ప్రత్యేకంగా తహశీల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 10 రకాల ఫార్మాట్ తో కూడిన దరఖాస్తు ఫారమ్ ద్వారా రైతులు దరఖాస్తులు తహశీల్దార్ కు అందించాలని సూచించారు. మండలం లో వచ్చిన దరఖాస్తులను మే 1 నుంచి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టేందుకు ప్రత్యేకంగా నాలుగు టీమ్ లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుల విచారణ కు కూడ ప్రత్యేకంగా గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం విచారణ చేపడతామని అన్నారు. గ్రామ సభలో రిజిష్టర్ నమోదు పక్కాగా ఉండాలని ఆదేశించారు. చెన్నారంలో సభలో 62, బైరవునిపల్లి లో 82, ఆజయ్ తండా లో 4 దరఖాస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, తహశీల్దార్ లు వి. వెంకటేశ్వర్లు, తఫ్జల్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, వివిధ అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ లో కనీస సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు తప్పవు

### జిల్లా డీఎస్ఓ చందన్ కుమార్



**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :** పెట్రోల్ బంక్లలో కనీస సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు తప్పవని జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్ హెచ్చరించారు. మండలం లోని తిరుమలాపురం గ్రామం వద్ద ఉన్న పెట్రోల్ బంక్ ను . మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. యాజమాన్యం కు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లా లోని పెట్రోల్ బంక్ లలో వినియోగదారులకు ఇవ్వాల్సిన సౌకర్యాల ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. బంక్లపై వచ్చే ఫిర్యాదుల పై ఎప్పటికప్పుడు విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.వినియోగదారులు ఫిర్యాదుల ను బాక్సులో వేయవచ్చునని అన్నారు. ఏదైనా సమస్య, ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. ప్రతీ విషయం ను నోటీస్ బోర్డులో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మండలం లోని వివిధ గ్రామాలలో ఉన్న రైస్ మిల్లులను తనీఖీ చేశారు. అక్కడి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సివిల్ సప్లై రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన ప్రతిభ విద్యార్థులు

**కల్లూరు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభా జూనియర్ కళాశాల కల్లూరు విద్యార్థినీ విద్యార్థులు స్టేట్ రేకులు సాధించి మరోసారి విజయకేతనం ఎగరవేసి మాకు మేమే సాటి అని నిరూపించుకున్నారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో శిరసాని నవదీప్ 991/1000 స్టేట్ ర్యాంక్, పాలెం రమ్య స్ఫూర్తి 990/1000 స్టేట్ ర్యాంక్,కత్తి మహేశ్వరి 984/1000 స్టేట్ ర్యాంక్,ద్వితీయ సంవత్సరం బైపిసి ఇంగ్లీష్ మీడియం విభాగంలో గంగదేవుల వర్షిణి 986/1000 స్టేట్ ర్యాంక్ , కోట శరణ్య 867/1000,ద్వితీయ సంవత్సరం సిఇసి విభాగంలో కంచపోగు గోపీచంద్ 845/1000, మొదటి సంవత్సరం ఎంపీసీ అనుమాల శ్రీ కావ్య 456/470, జాలా కృష్ణవంశీ 449/470,రమణ శశిధర్ 445/470,బైపిసి విభాగంలో దారా మార్టిన్ విద్యా రాజ్ 421/440,చింతపల్లి ప్రియాంక 418/440,సీఇసీ విభాగంలో పోతురాజు నిహారిక 475/500,పోతురాజు సుష్మ 467/500 పైన వివరించిన విధంగా స్టేట్ ర్యాంకులు సాధించారని ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపుడి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను ఇలాంటి ఫలితాలను సాధించడానికి తోడ్పాటు అందించిన వారందరినీ ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ,కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు,ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ విద్యావేత్త లక్కినేని ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపుడి నాగేశ్వరరావు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.ప్రసాద్ రావు,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



SIRASANI NAVADEEP
S/O PICHIAIAH
GROUP: II MPC (EM)
HT.NO. 2543217209
MARKS: 991/1000



PALEM RAMYA SPOORTHI
D/O PRASAD
GROUP: II MPC (EM)
H.T.NO: 2543217199
MARKS: 990/1000



KATHI MAHESWARI
D/O APPARAO
GROUP: II MPC (EM)
H.T.NO: 2543217204
MARKS: 984/1000



GANGADEVULA VARSHINI
D/O KRISHAM RAJU
GROUP: II BIPC (EM)
H.T.NO: 2543217242
MARKS: 986/1000

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కెఎస్ఎం విద్యార్థులు




**తల్లాడ, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ స్థానిక కే ఎస్ ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో విజయఢంకా మ్రోగించి రాష్ట్రస్థాయి మార్కులతో పాటు,మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ .విభాగంలో కె. పూజిత మల్లారం 993 మార్కులు, ఎం.డి రజిమున్ బేగం మల్లారం 991 మార్కులు , కె.శరణ్య మల్లారం 990 మార్కులు, బై.పీ.సీ విభాగంలో ఎం. జ్యోతి 942 మార్కులు కె. ఏంజెల్ 925 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో టి . ప్రణవి తల్లాడ 465 మార్కులు ,జి. శిరీష మల్లారం 459 మార్కులు ,టి .రేవతి ,జే. హన్సిక 458 మార్కులు ,బై.పీ.సీ విభాగంలో టీ .నీలిమ తల్లాడ 431 మార్కులు, సి.ఈ.సి విభాగంల ఎస్.కె 432 మార్కులు సాధించారు. గత కొన్ని సంవత్సరాలుగా విజయపరంపర కొనసాగిస్తూ తల్లాడ మండల స్థాయిలో ముందంజలో నిలుస్తున్న కె ఎస్ ఎం జూనియర్ కళాశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ , జడ్.పి.ఎస్ హై స్కూల్ నూతనకల్ ప్రధానోపాధ్యాయులు . రమేష్ అభినందించారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి. ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి. శ్రావణి ,ప్రిన్సిపల్ , తాళ్లూరిరామారావు ఏ.వో.యాచమనేని .శశాంక్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రపంచ గమనాన్ని మార్చిన మహానీయుడు లెనిన్: బాగం

**లెనిన్ జయంతి సందర్భంగా ఘన నివాళి**




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సిద్దాంతం, ఆచరణ, పోరాటంతో ప్రపంచ గమనాన్ని మార్చిన మహానీయుడు విఐ లెనిన్ అని ఆయన మార్గం నేటికి ఆదర్శనీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మార్క్స్ భావజాలంలోని విప్లవ సారాంశాన్ని సిద్దాంతంగా కార్యచరణ రూపంలోకి తీసుకు వచ్చిన మహా మేధావి లెనిన్ అన్నారు. విఐ లెనిన్ 155వ జయంతి సందర్భంగా స్థానిక గిరిప్ర సాద్ భవన్లో మంగళవారం లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లా డుతూ లెనిన్ కార్మిక, ఉత్పాదిక వర్గాలను సైద్దాంతికంగా, రాజకీయంగా చైతన్యం చేసి సాయుధులను చేశారన్నారు. అక్టోబర్ విప్లవం విజయ వంతం తర్వాత కేవలం రష్యాకు -పరిమితం కాకుండా ప్రపంచ సోష లిస్టు పునర్మిర్మాణం, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నిర్మాణంపై దృష్టి సారిం చారని హేమంతరావు తెలిపారు. మారిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లెనిన్ మార్గం, ఆచరణ మరోమారు ఎజెండాపైకి వచ్చిందన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపద అతి కొద్ది మంది చేతుల్లో పోగుపడుతున్న సమయంలో ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత వామపక్ష లౌకిక -శక్తులపై ఉందన్నారు. సమాజాన్ని చీల్చే దిశగా మతోన్మాదం పెచ్చురిల్లుతుందని ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో ప్రజల పక్షాన పోరాడటమే లెనిన్కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ -సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, ఎస్కె సైదా, చావా వెంకట్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లాకార్యదర్శి ఇటికాల రామకృష్ణ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి..)

-కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి, సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా, విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో



నిర్ణయాన్ని, కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చన్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు, ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డు ను మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు, సమస్యలకు సవరణలకై, చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముందన్నారు.ఆబాది, నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కలెక్టర్గా నేను రైతుల పక్షం.. అన్నదాతకు నష్టం కల్గితే సహించేది లేదు**

**మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దు**

**రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించా లి**

**ముదిగొండ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలంలో పర్యటించారు. మేడేపల్లి గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి సమక్షంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లలకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సరే రైతుల పంటల కొనుగోలు కాలయాపనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, లోడ్లు ఎత్తటం లేదని, తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ 16:38 రకం ధాన్యాన్ని తీసుకోవడం లేదని ఇవి దొడ్డు రకం బియ్యం అని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే తాము పంట



వేశామని ఇప్పుడు ఇలా అనటం ఏమిటని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వెంటనే సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగొలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మిల్లర్లు సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అన్నారు. సన్న వడ్ల క్రింద ధాన్యాన్ని పరిగణించకపోతే తమకు బోనస్ రాదని రైతులు తెలపగా, అన్ని విషయాలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్ఫాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, మండల వ్యవసాయ అధికారి వేణు, ఆర్ఐ వహీద, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భజలాల రీచార్జ్‌కు సహకారం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని వార్డ్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఇండకుడు గుంతల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలపై చర్చ జరిగింది. ప్రతి ఇంటి వద్ద, ప్రతి కమర్షియల్ భవనాల వద్ద ఇండకుడు గుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టాలని అధికారులకు సూచించబడింది. వార్డ్ ఆఫీసర్లు తమ తమ డివిజన్లలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఎవరికెవరికీ ఇంకా గుంతలు లేవో గుర్తించి వారికి అవగాహన కల్పించాలని . ఈ గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని అధికారులు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం. 350 (తేదీ: 9-6-2000) ప్రకారం, 100 చదరపు మీటర్ల కంటే ఎక్కువ స్థలాల్లోని భవనాలకు ఇండకుడు గుంతలు తప్పనిసరి. ఈ గుంతల కొలతలు సుమారు 1.2 మీ %ఇ% 1.2 మీ %ఇ% 2.5 మీటర్ల లోతుగా ఉండాలి. 50% భాగం 40 మిమీ గ్రావెల్‌తో, తదుపరి 20% భాగం 20 మిమీ గ్రావెల్‌తో, మరో 20% భాగం 10 మిమీ గ్రావెల్‌తో నింపాలి. చివరిగా, పైభాగంలో 10% భూమితో నింపి విత్తనం వేసేందుకు ఉపయోగించవచ్చు. నిర్మాణ సమయంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. భవిష్యత్తులో నీటి కొరత నివారణకు ఈ గుంతలు ఒక శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఇంటి యజమాని దీనిని తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులు కోరారు.



# పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## సదరం క్యాంపుల నిర్వహణ చేపట్టాలి

## వితంతు పెన్షన్లపై చర్యలు వెంటనే చేపట్టాలి

## అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, సదరం క్యాంపు ల నిర్వహణ, వితంతు పెన్షనులపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున, పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాల దిగుబడి ఎక్కువగా ఇచ్చే గేదెలను ఎంపికచేయాలన్నారు. యూనిట్లను అధికారులు తనిఖీలు చేస్తూండాలన్నారు. వెటర్నరీ డాక్టర్ సేవలు ఇందిరమ్మ డెయిరీ కి అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పశుగ్రాసం కు చర్యలు చేపట్టాలన్నారు. యూనిట్లు ఒక్కటి డైవర్ట్ కాకుండా పటిష్ట తీసుకోవాలన్నారు. మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.కంటెయినర్ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. దివ్యాగుల ధ్రువీకరణ నిమిత్తం చేపట్టే సదరం క్యాంపులు రెగ్యులర్ గా చేపట్టాలన్నారు. సదరం క్యాంపుల వద్ద సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. వితంతు పెన్షన్ల విషయమై దరఖాస్తు అందగానే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యుపిఎస్ జజ్జులరావుపేట పాఠశాల వార్షికోత్సవం

## విద్యార్థుల ఫోటోతో క్యాలెండర్ ఆవిష్కరణ

**కూసుమంచి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల జుజ్జులరావుపేట గ్రామంలో పాఠశాల వార్షికోత్సవంఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఫోటోతో క్యాలెండర్ మండల ఎంఈఓ వీరస్వామి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి చే ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని దీనిని ప్రతి తల్లిదండ్రులు గమనించి మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాట్లాడారు. తదనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు అందించడం జరిగినది. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సుభద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ రావు, కార్యదర్శి రవిశంకర్, ఉపాధ్యాయులుయాకయ్య, సునీత, వీరబాబు పద్మ పాల్గొన్నారు.





# 27న తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

## జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు ఈ నెల 27 న (ఆదివారం)నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా పత్రాల లీకేజీ వదంతులు నమ్మవద్దని, వదంతులు దృష్టికి వస్తే వెంటనే, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కి తెలియజేయాలని తెలిపారు. పరీక్షా హాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం జిల్లా రైతుల సమస్యలపై కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కి తెలియజేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యంగా, సత్యుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులు జాబితాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని, రైతులకు సరైన న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. 1638 సన్నరకం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని సేకరించాలి, కానీ కొనుగోళ్ల కేంద్రాల్లో 1638 సన్నరకం ధాన్యం కొనుగోలు జరగటం లేదని, 1638 సన్నరకం ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మోహన్ రావు, అశోక్, మల్లిదు వెంకన్న, ఆసిఫ్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ప్రతిభ




**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:** దస్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కు చెందిన విద్యార్థుల ప్రతిభ చూపారు. ద్వితీయ సంవత్సరంలో 73 మంది విద్యార్థులకు గాను, 66 మంది విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగం లో రూపా శ్రీ అనే విద్యార్థిని 984, సీహెచ్.రమ్య 970 లు సాధించారు. బైపీసీలో శిల్పా 963, ప్రవల్లిక 937, సమీరా 937 మార్కులు సాధించారు. అదే విధంగా ప్రధమ సంవత్సరం విద్యార్థినులు 77 మంది విద్యార్థులకు గాను, 83 శాతం 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ లో పి.ధనలక్ష్మి 468, యం. ధరణి 465, నిఖిల 463, మార్కులు సాధించారు. బైపీసీలో వెన్నల,427, సంజన 424, మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ యం.పద్మావతి, ఆద్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం లో మొత్తం 117 మంది విద్యార్థులకు గాను, 73 మంది ఉత్తీర్ణత తో 62 శాతం సాధించారని, అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో 124 మందికి గాను, 78 మది ఉత్తీర్ణత తో 63 శాతం సాధించారని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత




రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి అన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ భారతి–కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఇప్పటివరకు 6 మండలాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికయిన నేలకొండపల్లి మండలంలో 32 గ్రామాలకు గాను ఇప్పటి వరకు 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, 1079 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో మేజర్ గా సాదా బైనామాల దరఖాస్తులు 508 ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 10 నుండి 15 శాతం మిస్ మ్యాచ్ సర్వే నెంబర్లు ఉన్నట్లు, సర్వే చేపడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

**ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి**

**భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**నేలకొండపల్లి మండలం చెన్నారం, అజయ్ తాండ, భైరవునిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన నోడల్ అధికారిణి**

**నేలకొండపల్లి, (ప్రజా జ్యోతి) :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం చెన్నారం, అజయ్ తాండ, భైరవునిపల్లి గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని




తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. చెన్నారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 54, అజయ్ తాండ గ్రామానికి సంబంధించి 4, భైరవునిపల్లి గ్రామానికి సంబంధించి 82 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు.

స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన యరమల రమ్య శ్రీ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళ వారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో యరమల రమ్య శ్రీ రెడ్డి అద్భుతమైన ప్రతిభను కనబరిచి అందరిలో ఆకర్షణగా నిలిచారు. ఎంపీసీ గ్రూపులో చదువుతున్న రమ్య శ్రీ రెడ్డి మొత్తం 470 మార్కుల్లో 467మార్కులు సాధించి, తన ప్రతిభతో ప్రశంసలు అందుకున్నారు. స్థానిక ఖమ్మంలోని చైతన్య కాలేజ్‌లో విద్యనభ్యసిస్తున్న ఆమె, మొదటి సంవత్సరం ఫలితాలలో 470కి 467 మార్కులు సాధించిన సంగతి తెలిసిందే. రమ్య శ్రీ రెడ్డి ఈ విజయం సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు యరమల శ్రీనివాసరెడ్డి, అంజమ్మ లతో పాటు పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు గ్రామ పెద్దలు రమ్య శ్రీ రెడ్డిని ఒక సాధారణ విలేజ్లో చింతకాని మండలం కోమట్ల గూడెం గ్రామంలోపుట్టి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి తన ప్రతిభతో అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల అందరూ అభినందించారు.

# పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఏప్రిల్22(ప్రజా జ్యోతి :** పట్టణంలోని పాత సెంటర్ లో గల యుపిఎస్ పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారు లతో కలిసి ఆనందంగా గడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి నిధులను కేటాయించారని,పాఠశాల అభివృద్ధికి మేము సిద్ధంగా ఉన్నామని, చిన్నారుల కోసం వారి అభివృద్ధి కొరకు ఏమి చేయటానికి అయినా సిద్ధంగా ఉన్నామని, మంచిగా చదువుకొని రేపటి బంగారు భవిష్యత్తు ఈనాటి చదువు పైన ఆధారపడి ఉంటుంది అని తెలియజేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా పిల్లలు ఎక్కువ ఇంట్లోనే గడపాలని,వడదెబ్బకు గురి కావద్దని, తల్లిదండ్రులు పిల్లలపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా,షరీఫ్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నగరం మున్సిపాలిటీ ముందస్తు చర్యలు :మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాదేశిక సమస్యల పరిష్కారానికి నగర మున్సిపాలిటీ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో లకారం ప్రాంతంలోని బ్రిడ్జి నుండి మసీదు వరకు ఉన్న ప్రధాన కాలువను శుభ్రపరిచి, వెడల్పు చేసే పనులను మున్సిపల్ కమిషనర్ స్వయంగా సందర్శించి, ఇప్పటివరకు జరిగిన పనులను సమీక్షించారు. "వర్షాకాలంలో నగర ప్రజలు ఇబ్బందులు లేకుండా అన్ని ప్రాంతాల్లోని మురుగు కాలువలు, డ్రైనేజి వ్యవస్థను ముందుగానే పరిశుభ్రం చేయడం ద్వారా వరదల ప్రభావం లేకుండా చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు. లకారం ప్రాంతంలో ప్రధాన కాలువ వెడల్పు చేయడం ద్వారా నీటి ప్రవాహం సులభంగా జరిగే అవకాశముందని, ఇది స్థానికుల ఆరోగ్యానికి మరియు సురక్షిత నివాసాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులు, హాజరై పనుల పురోగతిపై కమిషనర్‌కు వివరాలు అందించారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్

## జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 24,26,37.డివిజన్ల లో ఆయా డివిజన్ నుండి చేపట్టిన జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఉపమేయర్ ఫాతిమా జోహార, కమర్తపు మురళి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించి చర్చి కాంపౌండ్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించారు. భారత దేశం నేడు విపత్కర పరిస్తితులు ఎదుర్కొంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నది.అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవలసిన ఆవశ్యకత మనందరి బాధ్యతగా భావించాలని అన్నారు. రాష్ట్రంలో 15 నెల లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,, ఆత్మ కమిటీ చైర్మన్ శేఖర్ గౌడ్, కార్పొరేటర్లు పాకాలపాటి విజయనిర్మల శేషగిరి, గజ్జల లక్ష్మీ వెంకన్న, కొత్తపల్లి నీరజ, లాకవత్ సైదులు, రాపర్తి శరత్ కుమార్, పల్లెబోయిన చంద్రం, మందడపు మనోహర్ రావు,చామకూరి వెంకటనారాయణ, మదూరి ప్రసాద్, కన్నం ప్రసన్న కృష్ణ, మలీదు వెంకటేశ్వర్లు, దొడ్డ నగేష్, శౌకత్ అలీ, రావూరి కరుణ, శెట్టి రంగారావు, పునకుల్లు రాములమ్మ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సౌజన్య, వన్ టౌన్ ఇన్చార్జ్ ఎస్ కే ఖాదర్ బాబా, గౌస్, పాలకుర్తి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూడు డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి మార్కుల ప్రభంజనం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం ప్రకటించిన జూనియర్, సీనియర్ ఇంటర్ఫ లితాలలోకృష్ణణి జూనియం ళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ఇంటర్ ఎం.పి.సి విభాగంలో 1000 మార్కులకుగాను కె హాసిని - 994, ఎ ప్రియంబిక - 993, ఎస్ సాయి సంజన - 993, వై స్ఫూర్తి - 993, టీ చందాన - 991, సంతోష్రెడ్డి - 991మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో 1000 మార్కులకుగాను జ్యోత్స్న - 994, కెనవ్యశ్రీ%-% 988మార్కులుసాధించారు. జూనియర్ ఇంటర్ ఎం.పి.సి విభాగంలో 470మార్కులకుగాను ఆర్ భువనకృతి - 468, బి పవిత్ర - 468, ఇ హర్షిత్ - 467, ఎం వెంకటేశ్వర్లు - 467, ఎం సాయిసాత్విక - 467, వి రాజిలక్ష్మి - 467, వి ఎస్ ఎస్ లక్ష్మి - 467, కె భరత్కుమార్ - 467, డి భానురమ్య - 467, ఎన్ చందాన - 467, వి గణేష్ - 467, సిహెచ్ సౌమ్యశ్రీ - 467, పి.హర్షవర్ధన్ 467 మార్కులుసాధించారు.బి.ఐ.పి.సి విభాగంలో 440 మార్కులకుగాను%+% ప్రహర్ష - 437, ఎన్ కరుణశ్రీ - 437, సిహెచ్ ఇందిరా - 436, కె అఖిల్సాయి - 436, ఎండీ అయేషా - 436 మార్కులు సాధించారు. ఎం.ఈ.సి విభాగంలో 500 మార్కులకు గాను టి సహస్రలీల %-% 491 మార్కులుసాధించారు. సి ఈ సి విభాగంలో 500 మార్కులకు గాను ఎం వర్ష %-% 483 సాధించి కళాశాల ప్రతిష్టను ఇనుమడించారు. సమిష్టకృషితోనేరాష్ట్రస్థాయిమార్కులు.. కార్పేరేట్ స్థాయి ధీటుగా ఇంటర్ పరిక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి అత్యధిక మార్కులు రావడానికి కళాశాల సిబ్బంది , విద్యార్థులు , తలిదండ్రులు , అధ్యాపకులు సమిష్ట కృషితోనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ అన్నారు . ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్లు మార్చవరపు కోస్తేశ్వర రావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు , కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య , అకాడమిక్ డీన్ ఎల్లూరి వంశి కృష్ణ , ఎ.ఓ నిరంజన్ కుమార్, అధ్యాపక బృందం విద్యార్థులకి అభినందనలు తెలియజేచారు.

# ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి :** ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ కళాశాల, తిరుమలాయపాలెం కేజీబీవీ కళాశాల, మహమ్మదాపురం గిరిజన వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి టి.గణేష్ ఎంపీసీలో 461/470, వొకేషనల్ లో ఎస్.శాంభావి 458/500, ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థి ఎస్, కార్తీక్ ఎంపీసీలో 893/1000, ఒకేషనల్ లో ఎన్.అంజి 964/1000 మార్కులు సాధించారు. అలాగే తిరుమలాయపాలెం మండలంలోని కేజీబీవీ కళాశాల నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కే.లోహిత (ఎంపీసీ)445, (బైపిసి)422, ఇంటర్ రెండవ సంవత్సరం బి కుందన (ఎంపీసీ) 920, బి స్పందన (బైపిసి) 833 మహమ్మదాపురం గిరిజన వెల్ఫేర్ కళాశాల 55.5 శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపడంతో విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కాలేజీ కమిటీ బాధ్యులు అధ్యాపకులు అభినందించారు. పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ శ్రీనివాసరావు గిరిజన వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ కేజీబీవీ కళాశాల స్పెషల్ ఆఫీసర్ కె రమణకుమారి విద్యార్థులను అభినందించారు.


B. Kundana


K. Lohitha


T. Ganesh


S. Karthik


S. Sambavi


N. Anji